# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 217 పేజీలు - 6 శనివారం 29 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## నీట్ పై లొల్లి చేయాల్సిందే...

**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్ 28 :** పార్లమెంట్లో ప్రశ్నించాల్సిన అంశాల గురించి ఇండియా కూటమి గురువారం రోజున కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయింది. ఈ సమావేశానికి కూటమిలోని పలువురు నేతలు హాజరయ్యారు.ఈ సమావేశానికి రాహుల్ గాంధీతో పాటు సమాజ్ వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్, ఆర్జేడీ ఎంపీ మిసా భారతి, ఎన్సీపీ నుంచి శరద్ పవార్, సుప్రియా సూలే, కేసీ వేణుగోపాల్, ఆప్ నేత సంజయ్ సింగ్, టీఎంసీ నేత డెరెక్ ఓబ్రియన్ హాజరయ్యారు. పార్లమెంట్ లో లేవనెత్తాల్సిన అంశాలపై ఇండియా కూటమి చర్చించింది. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతి ప్రసంగంపై ఈ సమావేశంలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో నీట్, అగ్నివీర్, నిరుద్యోగం వంటి అంశాలపై చర్చించాలని కూటమి నిర్ణయించింది. డీఎంకే ఎంపీ టీ రవి మాట్లాడుతూ, నీట్ అంశంపై నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా నీట్ అంశంపై రేపు పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఒక వేళ ఈ అంశంపై చర్చించేందుకు అధికార పక్షం అనుమతించకుంటే సభలో నిరసన తెలపాలని భావిస్తున్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సోమవారం నుంచి జరిగే చర్చలో పాల్గొనాలని ఇండియా కూటమి నేతలు నిర్ణయించారు.

## మూఢమి (మూఢము) పోయాక

# ఇందిరమ్మ కానుక



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 28 :** ఎన్నికల సమయంలో మహిళలను ఆకట్టుకునేలా అనేక హామీలు.తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ ఈ పథకం కింద అర్హులు. గతంలో ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికే ఈ పథకం వర్తింప చేశారన్న విమర్శలు ఉన్నాయి.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వరసగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళుతుంది. ప్రధానంగా మహిళలను ఆకట్టుకునేందుకు ప్రాధాన్యత ఇస్తూ వెళుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు తెలంగాణ వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. దీనికి మంచి స్పందన లభించింది, ఇంకా లభిస్తూనే ఉంది. ఇక మహిళలు అత్యంత ఇష్టపడే, కష్టపడే వంటింట్లో కష్టాలను కూడా గుర్తించి ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీని కూడా ప్రారంభించింది. దీంతో పాటు ఉచిత విద్యుత్ ను కూడా అమలు చేసి మహిళ ఓటర్లను పార్టీకి అంటుకుపోయేలా ప్రభుత్వం తొలి దశలోనే నిర్ణయాలను తీసుకుంది. ఇచ్చిన హామీలను అమలుపర్చింది. గత ఎన్నికల సమయంలో మహిళలను ఆకట్టుకునేలా అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అందులో మరొకటి ఇందిరమ్మ కానుకగా యువతుల వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 10 గ్రాముల (తులం) బంగారాన్ని ఇవ్వనున్నట్టు పేర్కొంది. అయితే ఈ స్కీమ్ అప్పట్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీ వరకూ అనేక రాజకీయ పార్టీలు వెటకారం చేశాయి. లక్ష రూపాయల నగదు వరకూ ఓకే. తులం బంగారం ఏంటి అంటూ సెటైర్లు కూడా వినిపించాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదేమీ చూసుకోకుండా తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని తెలిపింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ

వివరాలు 2లో




**తొలి అక్షరం/సిద్దిపేట, జూన్ 28 :** పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ సాధించిన మనకు గిదో లెక్కనా? అని వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీయే నాయకులను తయారు చేస్తుంది తప్ప.. నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరని స్పష్టం చేశారు. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే అని తెలిపారు. మెరికల్లాంటి యువ నాయకులను పార్టీ సృష్టిస్తదని చెప్పారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు

వివరాలు 2లో

## బీఆర్ఎస్‌ను వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధ లేదు : కేసీఆర్

## తీహార్ జైల్లో హరీష్ రావు... కల్వకుంట్ల కవితతో ములాఖత్..



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 28 :** ఢిల్లీ మద్యం కేసులో తిహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను మాజీ మంత్రి హరీశ్‌రావు ఈరోజు కలవడం జరిగింది.ఉదయం ములాఖాత్ సమయంలో ఆమెను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మానసికంగా ధైర్యంగా ఉండాలని హరీష్ రావు కవితకు సూచించారు. గతంలోనూ కవితను మాజీ మంత్రి కేటీఆర్ సహా పలువురు కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్లు కవితతో ములాఖత్ అయ్యారు.



## త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డిని కలుస్తా:ఎంపి అర్వింద్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28:** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ, జక్రాన్ పల్లి ఎయిర్ పోర్టు ఏర్పాటు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చర్చిస్తానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కోసం కొడంగల్, మధిర అసెంబ్లీ నియోజవర్గాలను ప్రభుత్వం ఎంపిక చేయడాన్ని ఆయన విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలో అర్వింద్ మీడియాతో మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుల విషయంలో మీ సొంత నియోజకవర్గాలను మీరు చూసుకుంటే మరి తెలంగాణను ఎవరు చూసుకోవాలని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటులో మీ విజన్ ఏమిటో తెలియాలంటే రాష్ట్ర జాగ్రఫికల్ గా పైలెట్ ప్రాజెక్టులను ఎంచుకోవాలే తప్ప సొంత నియోజకవర్గాల్లో ఎంపిక చేస్తే దానిని ప్రజాపాలన అనరని విమర్శించారు.ఉమ్మడి ఏపీలో రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ యూనివర్సిటీలను నెలకొల్పి రాయలసీమ యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించి విమర్శల పాలైన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఆర్మూర్‌ను ఎంచుకుంటే ఉత్తర తెలంగాణకు అది సెంటర్ పాయింట్ అవుతుందని, దాని వల్ల ప్రభుత్వ ఉద్దేశం, లక్ష్యం ఏమిటో స్పష్టం అవుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రెండు యూనిట్లు ఎంచుకుంటే ఒకటి ఉత్తర తెలంగాణకు మరొకటి దక్షిణ తెలంగాణ నుంచి ఉండాలని లేదా నాలుగు ఎంచుకుంటే రాష్ట్రం నలుదిక్కులా ఏర్పాటు చేస్తే ఆ పథకాల వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను పైలట్ ప్రాజెక్టు కింద ఆర్మూర్‌లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి కోరుతున్న డిమాండ్ న్యాయమైనదేనని మద్దతు పలికారు. అప్పటి వరకు రాకేశ్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష విరమించుకోవాలని కోరారు.

## తప్పుడు కేసు పెట్టి నన్ను జైలు పాల్జేశారు: హేమంత్ సోరెన్

**తొలి అక్షరం/రాంచి,జూన్ 28 :** మనీలాండరింగ్ కేసులో తనను తప్పుగా ఇరికించి ఐదు నెలలు జైలులో ఉంచారని జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శుక్రవారం ఆరోపించారు. జార?ండ్ హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో బిర్సా ముండా జైలు నుంచి విడుదలైన సోరెన్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల గొంతును ప్రభుత్వం అణచివేస్తున్న తీరు చూసి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన చెప్పారు.తనకు వ్యతిరేకంగా ఒక కుట్ర జరిగిందని, తనను తప్పుడు కేసులో ఇరి కించారని ఆయన చెప్పారు. ఐదు నెలలు జైలులో తనను నిర్బం ధించారని ఆయన చెప్పారు. తాను న్యాయవ్యవస్థను గౌరవిస్తానని, కోర్టు తన తీర్పును వెలువరించించడంతో తాను విడుదలయ్యానని ఆయన చెప్పారు. అయితే న్యాయ ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదని ఆయన అన్నారు. తాను చేస్తున్న పోరాటాన్ని కొనసాగిస్తానని, తన లక్ష్యాన్ని సాధిస్తానని ఆయన స్పష్టం చేశారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులోజనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది.

# కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే



తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 28: బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మరో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీని వీడారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఇటీవల మాజీ మంత్రి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరిన సంగతి తెలిసిందే.ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# మాజీ ప్రధాని పీవీకి నివాళు లర్పించిన ఎంపీ రవిచంద్ర



తొలి అక్షరం/ఢిల్లీ,28జూన్ :స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు 104వ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ లీడర్ కేఆర్ సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావులు ఢిల్లీలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీవీ దేశానికి చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

# సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పివి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28 : సంస్కరణలతో దేశ ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పి.వి. చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పి.వి. చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి పి.వి. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రైవేటీకరణ దిశగా విద్యుత్ రంగాం.. అదానీకి అప్పగించనున్న ప్రభుత్వం

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28 : రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. హైదరాబాద్ పాతబస్తీలో విద్యుత్ పంపిణీ బాధ్యతలను పైలట్ ప్రాజెక్టుగా అదానీ గ్రూప్‌కు అప్పగించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.పాత బస్తీలో కరెంట్ బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదని, వసూలు చేసేందుకు వెళ్లే కరెంట్ సిబ్బందిపై దౌర్జన్యానికి దిగుతున్నారని సీఎం ఢిల్లీలో విలేకరులతో అన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.ఆ తర్వాత హైదరాబాద్ నగరంలో, ఆపై రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ బాధ్యతను ఆదానికి అప్పగిస్తామని తెలిపారు. అదానీ గ్రూప్ ద్వారా వచ్చే ఆదాయంలో 75% రాష్ట్ర ప్రభుత్వానికి, మిగిలిన 25% అదానీ గ్రూప్‌కు వెళ్తుందని చెప్పారు. దీనిపై ఇప్పటికే అదానీ గ్రూప్‌తో చర్చించామని, వారు అంగీకరించారని చెప్పారు. దీనికి సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్టును సిద్ధం చేయాలని అదానీ గ్రూప్‌ను కోరినట్టు వెల్లడించారు.



# 100 పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం





తొలి అక్షరం/స్టేషన్ ఘనపూర్,జూన్ 28:స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న 100పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీకి సంబదించిన స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యా,వైద్యం అందుబాటులో ఉంచాలానే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజలందరికి అందుబాటులో ఆర్టీసీకి చెందిన 4ఎకరాల స్థలం ఉందని,ఆ స్థలం ఏరియా అస్పత్రి నిర్మాణానికి అనువైన స్థలమని పేర్కొన్నారు. 2001లో ఆర్టీసీ డిపో ఏర్పాటు కోసం ప్రయివేట్ స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ అప్పగించడం జరిగిందని కానీ 23సంవత్సరాలు గడిచిన ఆ స్థలాన్ని ఆర్టీసీ వినియోగించుకోలేకపోయిందని తెలిపారు.నిరూపయోగంగా ఉన్న ఆ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖ బదలాయిస్తే 100పడకల ఏరియా అస్పత్రి నిర్మాణానికి సరిగ్గా సరిపోతుందని తెలిపారు.దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వీలైనంత తొందరలో రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని బదలాయించి అస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు సరిపడా సబ్బందిని వెంటనే నియమించాలని కోరారు.అదే విధంగా మండలానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా ప్రమాణలను మెరుగు పరిచి ఉన్నతమైన,నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందే విధంగా అలాగే పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి,విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మూఢమి (మూఢము) పోయాక ఇందిరమ్మ కానుక

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయల నగదు ఇచ్చే వారు. అలాగే షాదీ ముబారక్ పథకం కింద ముస్లిం యువతులు వివాహం చేసుకుంటే లక్ష రూపాయలు ఇచ్చే వారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ ఈ పథకం కింద అర్హులుగా నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు కొన్నేళ్ల పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం బీఆర్ఎస్ పథకం అమలు చేస్తూ వచ్చింది. అయితే అప్పట్లో ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికే ఈ పథకం వర్తింప చేశారన్న విమర్శలు వినిపించేవి. ఎమ్మెల్యేలతో పాటు స్థానిక నేతలు కూడా సిఫార్సు చేయనిదే ఈ పథకం వర్తించేది కాదన్న ఆరోపణలు వినిపించాయి. నిరుపేదలయిన వారికి ఎమ్మెల్యేనో, కారు పార్టీ నేత సిఫార్సు చేయకపోతే లక్ష రూపాయలు అందేవి కావని, నియోజకవర్గానికి ఇన్ని అని కొంత లిమిట్ పెట్టేవారిని కాంగ్రెస్ గతంలో ఆరోపించేది. ఇప్పుడు ఈ పథకాన్ని అమలు చేయడానికి రేవంత్ సర్కార్ రెడీ అయినట్లు తెలిసింది. వచ్చే నెల నుంచి నెలకు 2,500 రూపాయలు అర్హత కలిగిన మహిళలకు ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. అయితే ఇదిరమ్మ కానుక కింద పెళ్లి చేసుకున్న పేదింటి యువతులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, తులం బంగారం ఇచ్చేందుకు ప్రభుత్వం రెడీ అయిందట. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని వర్తింప చేయాలని నిర్ణయించారట. అయితే ప్రస్తుతం మూఢమి (మూఢము ) నడుస్తుండటంతో ముహూర్తాలు లేవు. ఆగస్టు నుంచి మంచి ముహూర్తాలున్నాయి. పెళ్లిళ్లు జరగనుండటంతో ఆ నెల నుంచే ఈ పథకాన్ని వర్తింప చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికార వర్గాలు తెలిపాయి. ఆగస్టులో రైతు రుణ మాఫీ ఉన్నప్పటికీ, మహిళలను ఆకట్టుకునేలా ఈ పథకాన్ని కూడా అదే నెల నుంచి వర్తింప చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.

# బీఆర్ఎస్‌ను వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధ లేదు : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ తదితరులు పాల్గొన్నారు.గత 15 రోజులుగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు శుక్రవారం కూడా కొనసాగాయి. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. అంతకు ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ తదితరులు పాల్గొన్నారు.కాగా, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కొనసాగుతున్న కేసీఆర్ ఆత్మీయ సమావేశాలకు మూడు రోజులు బ్రేక్ ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. కేసీఆర్‌తో పార్టీ ముఖ్యనేతలు చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆత్మీయ సమావేశాల పునఃప్రారంభ వివరాలను, ఏ నియోజకవర్గాల వారు ఎప్పుడు రావాలనే విషయాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.ఎన్నికల అనంతరం ఇప్పటికే పలు దఫాలుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమవుతున్నారు. ఈ క్రమంలోనే గత రెండు వారాలుగానియోజకవర్గాల వారీగా కార్యకర్తలు, నేతలను భేటీ అవుతున్నారు. తనను చూసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వస్తున్న ప్రజలతో ఓపికగా కలుస్తున్నారు. గంటల పాటు నిలబడి వారిని కేసీఆర్ ఆప్యాయంగా పలకరిస్తూ.. వారితో ఫొటోలు దిగుతున్నారు. గత 15 రోజుల్లో దాదాపు 50 వేలకు పైగా ప్రజలు తమ అభిమాన నేతను కలిసి తమ ఆనందాన్ని, కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌తో ఫొటోలు, సెల్ఫీలు దిగారు.

# ఆ రెండు పోస్టులకు పోచారం, ఆకునూరి మురళి

**- వ్యవసాయ కమిషన్ చైర్మెన్గా మాజీ స్పీకర్ - విద్యా కమిషన్ చైర్మెన్గా మాజీ ఐఏఎస్**

**- సీఎం రేవంత్ నిర్ణయం..అధిష్టానం ఆమోదముద్ర**

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 28: రాష్ట్రంలో వ్యవసాయ కమిషన్, విద్యా కమిషన్లను ఏర్పాటు చేస్తామంటూ గతంలో ప్రకటించిన సీఎం రేవంత్.. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వాటికి చైర్మెన్లుగా ఆయా రంగాల్లో నిష్ణాణితులైన వ్యక్తులను నియమించాలని ఆయన యోచిస్తున్నారు. వ్యవసాయ కమిషన్కు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని, విద్యా కమిషన్ చైర్మెన్గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని ఎంపిక చేసేందుకు సీఎం ఇప్పటికే నిర్ణయించినట్టు సమాచారం.ఆ మేరకు ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి సమాచారాన్ని చేరవేసి, ఒప్పించినట్టు తెలిసింది. ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి%ా% పార్టీలో ఇటీవలి చేరికలు, అదే సమయంలో అంతర్గతంగా నెలకొన్న సమస్యలపై ఏఐసీసీ పెద్దలతో చర్చలు జరిపిన సంగతి విదితమే. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం పార్టీలో చేరిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించినట్టు సమాచారం. గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన ఆయన స్వయంగా వ్యవసాయదారుడనే విషయాన్ని రేవంత్ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.ఆయనకు ఆ రంగంలో ఉన్న అపార అనుభవం, రాజకీయంగా ఉన్న సీనియార్టీ రీత్యా మంత్రి పదవినిచ్చి గౌరవించాలనే భావన ఉన్నప్పటికీ%ా%అదే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత సుదర్శన్రెడ్డిని కాదని, పోచారానికి మంత్రిపదవినవ్వటం నైతికంగా సరైంది కాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పని చేసిన సుదర్శన్రెడ్డి%ా% తెలంగాణ వచ్చిన తర్వాత ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్నే అంటిపెట్టుకుని ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అందువల్ల ఆయనకే మంత్రి పదవిని కట్టబెట్టాలని అధిష్టానాన్ని కోరారు. ప్రతిగా వ్యవసాయ కమిషన్ చైర్మెన్ పోస్టును పోచారానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు విద్యారంగంపై అపార అనుభవమున్న విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళిని విద్యా కమిషన్ చైర్మెన్గా నియమిస్తే ఆ రంగానికి న్యాయం జరుగుతుందంటూ సీఎం కాంగ్రెస్ అధిష్టానానికి వివరించారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆయా కమిషన్లను ఏర్పాటు చేయనున్నారని ఉన్నతాధికారులు తెలిపారు.




# సహకార రంగానికి వన్నె తెచ్చాం...

తొలి అక్షరం/కరీంనగర్, జూన్ 28: 'మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా నాకు, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు.మార్క్‌ఫెడ్‌కు అడగ్గానే వెయ్యి కోట్లను ప్రభుత్వం అప్పుగా తీసుకొని ఇచ్చింది. ఇఫ్కోకు ఫర్టిలైజర్స్ కోసం ఒకేసారి 250 కోట్ల రూపాయల చెక్కు ఇచ్చి ఎరువులు తీసుకువచ్చాం. వరి, మొక్కజొన్న కొనుగోళ్లకు, సహకార సంఘాల చైర్మన్లకు ప్రొటోకాల్ కల్పించే విధంగా జీవో తీసుకువచ్చి సహకార రంగానికే వన్నె తెచ్చాం' అని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అధ్యక్షతన కరీంనగర్‌లో జరిగిన మహాజన సభ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కేడీసీసీబీ, డీసీఎంఎస్, చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేసిన తాను మొదటిసారి కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్‌గా గెలిచిన తర్వాత కేడీసీసీబీ చైర్మన్ కావాలని అనుకున్నానన్నారు. అదే సమయంలో కొండూరి రవీందర్‌రావు సింగిల్ విండో చైర్మన్‌గా గెలిచి కేడీసీసీబీ చైర్మన్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత పదిహేను రోజుల్లోనే ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా ఎంపికయ్యానన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి పోటీచేసి మంత్రి పదవి దక్కించుకున్నానన్నారు. రాజకీయ తనకు జన్మనిచ్చింది సహకార రంగమేనని, ఏ పదవిలో ఉన్నా సింగిల్ విండో చైర్మన్‌గా మీతోనే ఉంటానన్నారు. అన్ని పార్టీలు సామరస్యంతో కలిసి పనిచేసి సహకార రంగానికి ఊపిరి పోద్దామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సమన్వయంగా కార్యక్రమాలను రూపొందించుకొని సహకార సంఘాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని చైర్మన్లు, పాలకవర్గాలకు సూచించారు. సిరిసిల్ల, ఇతర ప్రాంతాల చేనేత కార్మికులకు అండగా ఉంటామని మంత్రి ప్రభాకర్ ప్రకటించారు.

## కాంగ్రెస్‌లోకి రా.. భవిష్యత్ బాగుంటుంది..
## - డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డికి సూచన

సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డిని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా పనిచేసిన జగపతిరావు, పాపారావుతోపాటు తాను కూడా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యానని, అదే డీసీఎంఎస్ చైర్మన్ పదవిలో ఉన్న నీవు ధర్మపురి ఎస్సీ రిజర్వు నియోజకవర్గం కావడంతో ఎమ్మెల్యే కావాలనే కోరిక తీరడం లేదన్నారు. నిత్యం లక్ష్మీనర్సింహస్వామిని మొక్కుకో... మా పార్టీలోకి రా.. నీకు భవిష్యత్ ఉంటుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూనే సభ అధ్యక్షుడు కేడీసీసీబీ చైర్మన్, మాజీ టెస్కాబ్, నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అంటూ.. నిన్ను టెస్కాబ్ నుంచి దించేశాం కదా.. మాజీవే కదా అంటూ చలోక్తి విసిరారు.



## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



తొలి అక్షరం/చెన్నరవుపేట(నర్సంపేట)జూన్28: ఖానాపురం మండల కేంద్రంలో పలువురి బిఆర్ఎస్ కార్యకర్తలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శించారు.ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురి అయిన సీనియర్ నాయకులు చదలవాడ బసవ కుమార్ ని అలాగే అనారోగ్యంతో మరణించిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కుందనపల్లి వీరన్న తల్లి సోమక్క కుటుంబ సభ్యుల్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్,ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు,నర్సంపేట ఏఎంసి మాజీ చైర్మన్,ఎంపిటిసి,మాజీ సర్పంచ్,క్లస్టర్ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**- లయన్స్ క్లబ్ తరుపున శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేల నగదు అందజేత**

తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్28: వాన వస్తే ముద్దవుతున్న వృద్దురాలు,అంధుడైన ఆమె కొడుకు ఇంటి ధీనస్థితికి తెలుసుకున్న మహబూబాబాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ,లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ బాద్యులు స్పందించారు.ఈ మేరకు మీడియా,సోషల్ మీడియాలో మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామానికి చెందిన మందుల బక్కమ్మ అనే వృద్దురాలు,అంధుడైన ఆమె కుమారుడు నాగన్న కడు పేదరికంలో మగ్గడానికి తోడు వారు నివసిస్తున్న గూడు శిథిలావస్థకు చేరుకుని వర్షం కురిస్తే తడిసిముద్దవుతున్నారు. వారి ఈ దయనీయ పరిస్థితిని మీడియాల్లో వచ్చిన కథనాలకు ప్రతిస్పందించిన రెడ్ క్రాస్,లయన్స్ క్లబ్ బాద్యులు ఆ కుటుంబానికి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ పి.వి.ప్రసాద్, సెక్రటరీ మాధవపెద్ది వెంకట్ రెడ్డి,లయన్స్ క్లబ్ సీనియర్ బాద్యులు పరకాల శ్రీనివాస్ రెడ్డిలు పెద్ద నాగారంలోని గూడు బాగు కోసం ఎదురు చూస్తున్న తల్లీకొడుకులైన బక్కమ్మ,నాగమ్మలను కలిసి వారికి దైర్యం చెప్పారు. వారి ఇంటిపైకప్పు కోసం పెద్ద టార్పాలిన్, బ్లాంకెట్, దోమతెరలను అందించారు.లయన్స్ క్లబ్ తరుపున పరకాల శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేల నగదును అందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తొర్రూర్ మార్కెట్ మాజీ చైర్మెన్ టేకుల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ..మానవ సేవే మాధవసేవ అని గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ వారు బక్కమ్మ, నాగన్నలకు బాసటగా నిలవడానికి తమ గ్రామానికి రావడం సంతోషకరమన్నారు.కళ్లు లేకపోయినా మంచి గొంతుతో పాటలు పాడుతూ వృద్దురాలైన తల్లితోపాటు కుటుంబాన్ని పోషించు కుంటున్నా నాగన్నకు గూడు బాగుచేసుకోవడానికి సాయం చేయడం అభినందనీయమన్నారు.ఇంకా వీరికి సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యుడు పరకాల రవీందర్ రెడ్డి, గ్రామస్తులు యుదీశ్వర్ రెడ్డి,మందుల పరుశరాములు, అజ్మీరా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూన్28: నెక్కొండ మండల కేంద్రంలోని నాగారం గ్రామ (గ్రామదేవత) బొడ్రాయి ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ జిల్లా జడ్పీ ఫోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంటుక సోమయ్య,నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య,నెక్కొండ మండల పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, నాగారం గ్రామం బిజెపి బూత్ అధ్యక్షులు జమ్ముల సుధాకర్, బొడ్రాయి మొదటి వార్షికోత్సవం లో పాల్గొనడం జరిగింది.

# పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు





తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్28: నర్సింహులపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ఈ సందర్శన లో భాగంగా నర్సింహులపేట ఉన్నత పాఠశాలలో ప్రార్థనకి హాజరై విద్యార్థులకు విలువైన సందేశాన్ని ఇచ్చారు.అలాగే విద్యార్థుల నమోదు అధిక సంఖ్యలో వుండే విధంగా ప్రధానోపాధ్యాయులందరికి పలు సూచనలు ఇచ్చారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల ఉన్నత విద్యార్హత కలిగి వున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలని విద్యార్థులు ఏకాగ్రతతో వినాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజన పథకము,రాగి జావ,వంటి అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించడం సులభం అవుతుందని అన్నారు.అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నవోదయ సైనిక్ స్కూల్స్ లలో అ డ్మి ష న్లు పొందే అవకాశం కూడా ఉంటుందని అన్నారు.విద్యార్థులు నాణ్యమైన విద్యను సాధిస్తూ పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత పొందేలా కృషి చేయాలని అన్నారు.జిల్లాలో గత విద్యా సంవత్సరం ఒకే ఒక విద్యార్థి 10/10 గ్రేడ్ పాయింట్లు మాత్రమే సాధించారని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించి చదువుకున్న పాఠశాల కు తల్లిదండ్రులకు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.చదువులో వెనుకబడిన విద్యార్థులు ఆందోళన పడకుండా ప్రతి ఒక్కరి లో అనేక రకాలగా ప్రతిభను కలిగి వున్నారని,వారికి ఇష్టమైన రంగంలో రాణించాలని కోరారు.అనంతరం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో సమావేశమై మాట్లాడుతూ...కరోనా వల్ల విద్యార్థులు చదువులో వెనుక పడ్డారని ఆ ప్రభావం 10వ తరగతి ఫలితాలలో పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నర్సింహులపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి పొందిన ఫలితాల కన్నా గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ ఫలితాలు సాధించుటలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఉందని వారిని అభినందిస్తున్నానని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.విద్యార్థులు తెలుగులో వెనుకబడితే అన్ని సబ్జెక్టులపై ప్రభావం పడుతుందని తెలిపారు.ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తెలుగు, ఆంగ్లంలో రాణించినట్లయితే పదవ తరగతిలో మంచి ఫలితాలు పొందచ్చని తెలిపారు.సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.పాఠశాలలో వంట చేస్తున్న వంట కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి స్వయంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.మండల విద్యాధికారి గుగులోతు రాము,తేజోన్నత రెడ్డి,ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం వెన్నం వెంకట్ రెడ్డి,పూర్ణచందర్, నరేందర్,కుమారస్వామి,శేఖర్, వరకుమార్,శంకర్ నాయక్,కృష్ణ, వెంకట్ రెడ్డి,సంధ్య, శ్వేత,సునీత రాగిణి,పద్మావతి,సుజాత,సిఆర్పీలు శేషకుమార్,రవి,వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి జయంతి వేడుకలు

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్,28: తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాములపార్తి వెంకట నరసింహారావు 1991 నుండి 1996 వరకు భారతదేశ 9వ ప్రధాన మంత్రిగా పనిచేశారని అన్నారు.ఆయన పాలనలో భారతదేశంలోని అనేక గృహ ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేశారన్నారు. భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు"గా పీవీ నర్సింహారావు ని పిలుస్తారనీ అన్నారు. భవిష్యత్ ప్రధాన మంత్రులు అటల్ బిహారీ వాజ్‌పేయి పీవీ రావు ఆదేశంతో డాక్టర్ మన్మోహన్ సింగ్ దాదాపుగా దివాలా తీసిన దేశం ఆర్థిక పతనం నుండి రక్షించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విధానాలు చేసిన సంస్కరణల ప్రపంచీకరణ కోణాన్ని ప్రారంభించారనీ తెలిపారు.ఆ సమయంలో మైనారిటీ ప్రభుత్వానికి నాయకత్వం వహించినప్పుడు ఆర్థిక, రాజకీయ చట్టాలను నడిపించే సామర్థ్యం కోసం రావును చాణక్యకు సూచించారనీ అన్నారు. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,కాదండి అచ్చిరెడ్డి, శ్రీనివాస్, ధారావత్ సోమన్న,బిజ్జాల అనిల్,బిక్షం, మహేందర్‌లు పాల్గొన్నారు.



# సమానత్వంకై పోరాడుదాం

**- స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**

**- ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు తిరుపతక్క**

తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్28: స్త్రీ,పురుష సమానత్వం కై పోరాటాలు చేసే సమయం ఆసన్నమైందని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ)జిల్లా అధ్యక్షురాలు పగిడిపాల తిరుపతక్క పిలుపునిచ్చారు.శుక్రవారం తొర్రూర్ డివిజన్ మహాసభ నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం(శనిగకుంట తండ)కామ్రేడ్ అనసూర్యక్క నగర్ లో ఆలకుంట్ల దర్గమ్మ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పగిడిపాల తిరుపతక్క మాట్లాడుతూ...నానాటికీ సమాజంలో స్త్రీలపై అఘాయిత్యాలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తప్పితే ఎక్కడా కూడా తగ్గుముఖం పట్టినట్లు కనపడడం లేదని అన్నారు.నేటి ప్రభుత్వాలు కూడా కట్టడి చేయకపోగా మాదక ద్రవ్యాలు,విచ్చలవిడి మద్యం అమ్మకాలతో యువతను మత్తులో మునుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆడవారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని దుయ్యబట్టారు.నేటి బీజేపీ ప్రభుత్వం మనువాద వ్యవస్థకు మళ్ళీ ఆద్యం పోస్తు పురుషాధిక్య సమాజాన్ని ప్రభావితం చేసేవిధంగా వ్యవహరిస్తుందని అన్నారు.ముఖ్యంగా మహిళలను వంటింటికే పరిమితం చేసే కుట్ర పన్నుతోందని వారు విమర్శించారు. జిల్లా నాయకులు సామ రజిత,ఎస్ కవిత,ఎండి కవిత,కత్తుల ఉపేంద్ర,ఊడుగుల కనకమ్మ, ఐలమ్మ, భూలక్ష్మి, తారమ్మ,డివిజన్ నాయకులు మంజుల, కవిత, భద్రమ్మ, అరుణ, సరోజన, కాంతమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## మహంకాళి భూపతిని పరామర్శించిన మాజీ మంత్రి దయన్న

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్28: తొర్రూర్ డివిజన్ కేంద్రనికి చెందిన ఎంబీసీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి భూపతి స్వల్ప అస్వస్థత గురికాగా శుక్రవారం ఆయన స్వగృహంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.భూపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు హనుమాన్ల ప్రదీప్ రెడ్డి,కుర్ర శ్రీనివాస్,చకిలేల మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు నడక నేర్పింది పీవీ నరసింహారావు

**- పీవీ నరసింహారావు103 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



తొలి అక్షరం/ చెన్నారావుపేట(నర్సంపేట),జూన్28: రాజకీయాలకు నడక నేర్పింది పీవీ నరసింహారావు అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.పీవీ నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట మండలం,లక్నేపల్లి గ్రామంలోని పివి స్మారక మందిరంలో ఉన్న విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ..పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా ఇక్కడికి వచ్చి వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉంద న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పీవీ నరసింహారావు సేవలను గుర్తించలేదని విమర్శించారు.ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండు శాసనసభలో పివి నరసింహారావు కి భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. తర్వాత ప్రధానమంత్రి మోడీ పివి నరసింహారావు కి భారతరత్న ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజానాయకుడు బ్రతికున్న,చనిపోయిన చేసిన సేవలను గుర్తించుకోవాలన్నారు.ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విలువలు గల రాజకీయాలకు నడక నేర్పింది పీవీ నరసింహారావు మాత్రమే అని అన్నారు.వరంగల్ జిల్లాలోని మారు మూల గ్రామమైన లక్నేపల్లిలో జన్మించి, ప్రభుత్వం అబ్బురపరిచేలా పాలన చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం లేటుగా అయినా పీవీ నరసింహా రావు గొప్పతనాన్ని గుర్తించి భారతరత్న ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.వారు జన్మించిన గ్రామానికి గౌరవం తీసుకువచ్చేలా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పీవీ నరసింహారావు కూతురు వాణి దేవి ఎమ్మెల్సీ చొరవతో చాలా అభివృద్ధి పనులు జరిపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్,మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పీటిసి, ఎంపిటిసి, నర్సంపేట ఏఎంసి మాజీ చైర్మన్,మాజీ సర్పంచ్, కౌన్సిలర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పట్టణ కమిటీ భాద్యులు,క్లస్టర్ భాద్యులు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత భవనం ప్రారంభించిన ఎంపీపీ





తొలి అక్షరం/కేసముద్రం,జూన్28: కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని మహిళా సాధికారత భవనం ప్రారంభోత్సవం ఎంపీపీ వోలం చంద్రమోహన్ చేశారు.శుక్రవారం కాట్రపల్లి గ్రామంలోని మహిళా సాధికారత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ వోలం చంద్రమోహన్ స్థానిక ఎంపిటిసి గుగులోతు సునీత దసురు నాయక్ పాల్గొన్నారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ..కాట్రపల్లి గ్రామ డ్వాక్రా మహిళా సంఘాల మహిళలకు కనీసం సొంత భవనం లేక ఎన్నో ఇబ్బందులు పడరాన్నరు.ఇలాంటి సమయంలో మండల మహిళా సాధికారత నిధుల నుండి రూ.3.50 లక్షల రూపాయల నిధులతో భవన నిర్మాణము చేపట్టి పూర్తికానందున అసంపూర్తిగా ఉన్నందున మండల ప్రజా పరిషత్ ఎంపీపీ సహకారంతో మండల మహిళా సాధికారత నిధులు వెచ్చించి మహిళ సాధికారత భవన నిర్మాణము పూర్తి చేసినందున కృతజ్ఞతలు తెలిపారు.భవనానికి స్థల దాతలు కీర్తిశేషులు బొంత బిక్షం జ్ఞాపకార్థం వారి భార్య బొంత లక్ష్మి వారి కుమారులు బొంత రాజశేఖర్,అనిల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్,ప్రత్యేక అధికారి తోట శివప్రసాద్, ఏపిఎం రాజీవ్,పిఆర్ఏఈ మానస,పిసిసి సభ్యులు దసురు నాయక్,మాజీ సర్పంచ్ జల్లే సుమలత యాకాంబరం, మాజీ ఎంపీటీసీ ఎదర బోయిన రాణి - సూరయ్య,మహిళా సంఘాల వివో అధ్యక్షురాలు దాసరి పద్మ,జాటోత్ అఖిల,మాజీ వార్డు సభ్యురాలు బూర సుగుణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య,బూర బిక్షపతి,చాగంటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి జాటోత్ లక్ష్మణ్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్,మాజీ వార్డు సభ్యులు ఆంగోతు వీరు,బారాజు ఐలయ్య,పరికిపండ్ల మల్లేష్,బారాజు శ్రీనివాస్,అడపా రవీందర్,చంద్రయ్య, బొంత సంపత్,కాంగ్రెస్ యూత్ కమిటీ అధ్యక్షులు బాదావత్ నరేష్,సభ్యులు మారగొని రాజేష్,మల్లం సంపత్,చిలుకల వేణు,ఎన్ఎస్ఎన్ఎస్యుఐ యువ నాయకులు చీకటి ప్రశాంత్,బూర సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపాక సంజీవ,కారోబార్ బాల్య నాయక్, మహిళా సంఘాల మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫాం లను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**- డివిజన్ అధ్యక్షులు మరబోయిన రాజు యాదవ్**



తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్28: శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని ప్రభత్వ ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,రవి యాదవ్,బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్,జన చైతన్య అధ్యక్షులు నర్సింహా,పాండు,పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగ రెడ్డి,శోభారాణి,స్పందన,హేమబిందు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ నర్సింహా రావు 103వ జయంతి వేడుకలు

తొలి అక్షరం/పర్వతగిరి,జూన్28: పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నర్సింహా రావు 103వ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్,పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ..నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి,భారతదేశాన్ని ఆర్థికంగా బలోపితం చేసి ప్రగతి బాటలో నడిపించిన గొప్ప వ్యక్తి పివి నరసింహారావు అని అన్నారు.ఒక్క తెలుగు వ్యక్తిగా భారత ప్రధాని పదవిని అధిరోహించిన ఘనత పీవీకి దక్కిందన్నారు.బహుభాషావేత్తగా పేరుగాంచిన ఆయన తెలుగుతో పాటు హిందీ,ఇంగ్లీష్,ఉర్దూ, మరాఠీ,సంస్కృతం,తమిళం,కన్నడ భాషల్లో కూడా ప్రావీణ్యం సంపాదించిన గొప్ప వ్యక్తి నరసింహారావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్,దారం పూర్ణచందర్,కొమ్ము రమేష్, భాస్కర్,కిషన్,ముదురుకోళ్ల రమేష్, రాజు,వెంకన్న, కుమారస్వామి,సావిత్రి,సుల్తానా,పోకల శంకర్, వంగసాయి,వీరస్వామిలు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్ర మైంది: ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి








తొలి అక్షరం/పాపన్నపేట,జూన్28: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి అన్నారు.పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తూరు రాజయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీ నగర్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూర రఘోత్తమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి గొప్పదని,ఎందరో పేద విద్యార్థులకు సేవ చేసిన గొప్ప వ్యక్తి రాజయ్య అని కొనియాడారు.సమాజ సేవలో కూడా ముందుండే రాజయ్య జీవితం ధన్యమని అన్నారు.షెడ్యూలు ప్రకారమే పదోన్నతులు,బదిలీలు జరుగుతాయని మిగిలి పోయిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు తప్పకుండా అందరికి దక్కుతాయని అన్నారు.కొద్ది రోజులలో బడులలో ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఎల్లాపూర్ మాజీ సర్పంచ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి గొప్పదని సమాజంలో ఉపాధ్యాయునికి గొప్ప గౌరవం ఉందన్నారు.రాజయ్య ఎల్లాపూర్ గ్రామంలో 13 సంవత్సరాల పాటు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్,కార్యదర్శి సుంకరి కృష్ణ,మాస పత్రిక సంపాదక సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి,పాపన్నపేట మండల రిటైర్డ్ విద్యాధికారులు మోహన్ రాజ్, నర్సింహ చారి, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, మహేశ్వర్, శ్రీనివాస్ రావు,మాలతి,ఉపాధ్యాయులు పంతుల రాజు,తాళ్ల శ్రీనివాస్,విక్రమ్ గౌడ్, సురేష్, అంజనా చారి,కృష్ణ మూర్తి,గణేష్, రాములు,జనార్దన్, రవీందర్ రెడ్డి,మల్లేశం,విక్రాంత్ పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ రాహుల్ శర్మకు ఘన సన్మానం

**- శాలువాతో సత్కరిస్తున్న మహిళ సంఘం నాయకురాలు చెక్క స్వప్న**

తొలి అక్షరం/మొగుళ్లపల్లి, జూన్ 28: మండలానికి తొలిసారిగా వచ్చిన నూతన కలెక్టర్ రాహుల్ శర్మను మహిళా సంఘం నాయకురాల్లు చెక్క స్వప్న, దోమ్మటి కవితలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయన మండలానికి చెందిన ఆరేపల్లి, ఇస్సిపేట గ్రామాలలోని పాఠ శాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన క్రమంలో మహిళా సంఘం నాయకురాల్లు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.





# సూపరింటెండెంట్ దారం వెంకటరత్నం పదవి విరమణ

తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్28: దంతాలపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేయుచున్న దారం వెంకటరత్నం పదవి విరమణ సన్మాన కార్యక్రమం గౌరవ ఎంపీపీ ఉమా మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీటీసీ లు,ఎంపీడీవో వివేక్ రామ్,ఎంపిఓ అప్సర్ పాషా,మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,ఈజి ఎస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బావిలో పడి వ్యక్తి మృతి




తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్28: ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నరసింహపురం బంజర గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నరసింహపురం బంజర గ్రామానికి చెందిన నిమ్మరబోయిన నరేష్(26) రోజు మాదిరిగా గొర్రెల మేపనానికి వెళ్ళాడు.గోర్లు బావి వైపుకు వెళ్తుంటే వాటిని మర్లివ్వడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి చనిపోవడం జరిగింది. మృతుడు అవివాహితుడు.మృతుడి తండ్రి నిమరబోయిన ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎస్సార్ శంకుస్థాపన





తొలి అక్షరం/శాయంపేట, జూన్ 28 : మండల పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శుక్రవారం పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. పత్తిపాక గ్రామంలో పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్దే ధ్యేయమని, అందుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో శాయంపేట మండలానికి మరిన్ని నిధులు కేటాయించి, అన్నివిధాలా మండలాన్ని డెవలప్ చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ వెల్లడించారు. పత్తిపాక గ్రామానికి పద్మశాలి కమ్యూనిటీ భవనాన్ని కేటాయించినందుకు గాను, గ్రామానికి చెందిన పలువురు పద్మశాలీలు ఎమ్మెల్యే గండ్రకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు ఉన్నారు.









# అమ్మ ఆదర్శ పాఠశాలలకు మహర్దశ

**- మొగుళ్లపల్లిలో పనులను**

**పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**తొలి అక్షరం/మొగుళ్లపల్లి, జూన్ 28:** మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధుల పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొగుళ్లపల్లి గ్రామ శివారు ఆరెపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగే పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి వసతి కోసం రూ.1 లక్ష రూపాయలు, టాయిలెట్ ల మరమ్మత్తుల కోసం రూ.35 వేలు, విద్యుత్ పనుల కోసం రూ.50 వేలు, ప్రహరీ గోడ నిర్మాణం మరియు పాఠశాల బిల్డింగ్ మరమ్మత్తుల కోసం రూ.4 లక్షల చొప్పున మంజూరు కాగా పనులు చేపట్టారు. మొత్తానికి అమ్మ ఆదర్శ పాఠశాలల కోసం రూ.5.85 లక్షలు కేటాయించారు. అలాగే జడ్పీహెచ్ఎస్ ఇస్సీపేటలో రూ.9.25 లక్షలతో చేపట్టిన డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ పనులు, విద్యుత్ పనులు, బిల్డింగ్ మరమ్మత్తుల కోసం కేటాయించిన నిధుల పనులు ఏ మేరకు జరిగాయని ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఓ మహమ్మద్ హుస్సేన్, తహసిల్దార్ సునీత, ఎంపీఓ వీరస్వామి, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఏపిఎం రవివర్మ, టెక్నికల్ అసిస్టెంట్ రాము, ఆరేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడుజి విజేందర్, సీఏ భద్రయ్యలు పాల్గొన్నారు.




# కురవి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్28:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ పోలీస్ అధికారులను,సిబ్బందినీ ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ కురవీ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు.అందులో భాగంగా కూరవి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆహ్లాదకరమైన గార్డెన్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో గార్డెన్ చాలా బాగుందని అన్ని పోలీస్ స్టేషన్ లలో కూడా గార్డెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు.స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్,డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్,ప్రాసెస్ రిజిస్టర్,బీట్ డ్యూటీ బుక్స్,సస్పెక్ట్ చెక్ రిజిస్టర్,సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్,ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు.రికార్డులను ఏ రోజుకు ఆ రోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్,నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి,పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై గోపి కి సూచించారు.పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని,డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని,బ్లూకోల్ట్స్,పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్,పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు.రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో గొడవలు,అక్రమ రవాణా కు సంబంధించిన ప్రతి సమాచారం ముందస్తుగా తెలుసుకొని ఉండాలని అన్నారు.సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ పై ఎప్పటికప్పుడు డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# అంకురోత్పత్తి పరీక్ష కోసం విత్తన నమూనాను పంపించాం

**- జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్**

**తొలి అక్షరం/వర్ధన్నపేట, 28 జూన్ :** అంకురోత్పత్తి పరీక్ష కోసం విత్తన నమూనాను పంపించామని జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ అన్నారు. వరంగల్ కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ వర్ధన్నపేటలోని జ్ఞానాంబిక ఎరువులు, జనరల్ మర్చంట్ దుకాణాన్ని తనిఖీ చేసారు. రాయపర్తి మండలం రైతు కేఎన్ఎం – 1638 వరి నాసిరకంగా మొలకెత్తడంపై ఫిర్యాదుకు చేయగా, తదుపరి చర్య తీసుకోవడానికి స్టాక్ను అదుపులోకి తీసుకుని,అంకురోత్పత్తి పరీక్ష కోసం విత్తన నమూనాను పంపడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అదే రకం విత్తనాన్ని కొనుగోలు చేసిన అందుబాటులో ఉన్న ఇతర రైతులతో ఆమె మరింత ఆరా తీశారు.వారు మంచి మొలకెత్తారని, అదే విత్తనాన్ని తదుపరి కొనుగోలు కోసం వచ్చారని చెప్పారు.ఇది హైబ్రిడ్ విత్తనం కాదు,అయితే ఇది అధిక దిగుబడినిచ్చే సత్యమైన లేబుల్తో కూడిన నోటిఫైడ్ రకం మాత్రమేనని చెప్పారు.హనుమకొండ జిల్లాకు చెందిన సుమాంజలి సీడ్స్ ప్రైవేట్ సీడ్ ప్రొడ్యూసర్ ద్వారా ఉత్పత్తి చేయబడిందని,అయితే అంకురోత్పత్తి పరీక్ష నివేదిక అందిన వెంటనే విత్తన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిఏ,సీడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# దత్తు గారి గట్స్‌కు సెల్యూట్




ఇండియాస్ బిగ్గెస్ట్ మూవీ 'కల్కి' నిన్ననే ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు రెస్పాన్స్ కూడా అదిరిపోయే స్థాయిలోనే వచ్చింది.వేసవిలో సరైన సినిమాలు లేక వెలవెలబోయిన బాక్సాఫీస్‌లో ఒక్కసారిగా ఉత్సాహం తీసుకొచ్చింది 'కల్కి' మూవీ. ఈ ఏడాది ఇండియా మొత్తాన్ని ఏకం చేసి థియేటర్ల వైపు పరుగులు పెట్టించిన చిత్రమిదే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నార్త్, సౌత్ అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ థియేటర్లు కళకళలాడాయి.'కల్కి' తెలుగు సినిమా మరోసారి సగర్వంగా తలెత్తుకునేలా చేసిందనడంలో సందేహం లేదు. కేవలం రెండు సినిమాల అనుభవం ఉన్న ఓ యువ దర్శకుడిని నమ్మి వైజయంతీ మూవీస్ సంస్థ ఇంత భారీ సినిమాను ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యధిక బడ్జెట్లో (దాదాపు రూ.700 కోట్లని అంచనా) రూపొందించడం చిన్న విషయం కాదు.నాగ్ అశ్విన్ అశ్వినీదత్‌కు అల్లుడే కావచ్చు. అయినా అతడి అనుభవ లేమి గురించి కంగారు పడకుండా ఏమాత్రం రాజీ లేకుండా ఈ సినిమాను నిర్మించడం మామూలు సాహసం కాదు. సినిమాలో విజువల్స్, విజువల్ ఎఫెక్ట్స్ చూసి అశ్వినీదత్ మీద అందరికీ గౌరవభావం కలుగుతోంది. దర్శకుడితో పాటు నిర్మాతనూ అదే స్థాయిలో అభినందిస్తున్నారు జనం.ఇక్కడ ప్రస్తావించాల్సిన మరో విషయం ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కారు గత కొన్నేళ్లలో తమకు నచ్చని వారి సినిమాలను టార్గెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. అశ్వినీదత్ ఏమో జగన్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. తెలుగుదేశం పార్టీకి ఓపెన్‌గా మద్దతు ప్రకటించారు. ఈ సినిమా నిజానికి గత ఏడాదే రిలీజ్ కావాల్సింది. జగన్ ప్రభుత్వం ఉండగా 'కల్కి' రిలీజై ఉంటే మాత్రం అంతే సంగతులు. ఒకవేళ ఏపీలో ప్రభుత్వం మారకపోయి ఉన్నా 'కల్కి' టార్గెట్ అయ్యేది. మరి ఈ ప్రమాదం పొంచి ఉన్నా ఇంత భారీ సినిమా తీసి ధైర్యంగా టీడీపీకి మద్దతు పలికి, జగన్‌ను విమర్శించడం గుర్తు చేసుకుని దత్ గట్సే వేరని కొనియాడుతున్నారు నెటిజన్లు.

# జాక్ పాట్ ఛాన్స్ కొట్టేసిన నాగ్ అశ్విన్..



ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగిపోతున్న పేరు 'కల్కి'. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో తెరెకక్కిన ఈ మైథలాజికల్ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది.తొలి రోజు నుంచే బాక్సాఫీస్ పై వసూళ్ల దండయాత్ర చేసింది. ఇక ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీ కలెక్షన్లు సాధించింది. హాలీవుడ్ కు ఏమాత్రం తక్కువ కాకుండా ఈ సినిమాను నాగీ తెరకెక్కించాడు. దీంతో ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో నాగ్ అశ్వీన్ పేరు మారుమోగిపోతుంది. ఇక కల్కి2898 ఏడీ ఇచ్చిన సూపర్ హాట్ తో నాగ్ అశ్విన్ కి లక్కి ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. తన తదుపరి సినిమా ఓ టాలీవుడ్ స్టార్ హీరోతో చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. మరి.. ఆ హీరో ఎవరు, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.నాగ్ అశ్విన్ .. తొలుత మహానటి సినిమాతో టాలీవుడ్ లో ప్రత్యేకంగా కనిపించారు. ప్రస్తుతం కల్కి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేస్తున్నాడు. నిన్న మొన్నటి వరకు కూడా నాగ్ అశ్వీన్ అంటే ఒక డైరెక్టర్ అని మాత్రమే చాలా మందికి తెలుసు. అలానే ఆయన తెరకెక్కించే సినిమాలు బాగుంటాయి, ఫ్యామిలీ అంత కలిసి చూడొచ్చు, అలానే ఫుల్ గా ఎంటర్ టైన్ కావొచ్చు అనే అభిప్రాయం చాలా మందిలో ఉండేది.కానీ ఒకే ఒక్క సినిమా నాగ్ అశ్విన్ క్రేజ్ తో పాటు సినిమా చరిత్రనే తిరగారాసింది. కల్కి2898 ఏడీ సినిమాతో నాగ్ అశ్వీన్ ప్రభంజనం సృష్టించాడు. మహాభారతంని బేస్ చేసుకుని కలియుగంతానికి ముడి పెడుతూ ప్రస్తుతం సాంకేతికతను ఉపయోగించి ఆడియన్స్ కి అర్థమయ్యే రీతిలో కల్కి2898ఏడీ చిత్రాన్ని తెరకెక్కించాడు. హాలీవుడ్ సినిమాలను తలపిస్తూ ఈ సినిమాను నాగ్ డైరెక్ట్ చేశాడు. ఇక ఈ సినిమా చూసిన వారందరు నాగ్ డైరెక్షన్‌కి దా అవ్వడమే కాకుండా ప్రశంసల వర్షం కురిపిస్తోన్నారు.'కల్కి2898ఏడీ' తొలి రోజే దాదాపు రూ.190 కోట్లు కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమాతో వరల్డ్ వైడ్ గా నాగ్ అశ్వీన్ పేరు మారుమ్రోగిపోతుంది . ఇక కల్కి సినిమా ఇచ్చిన హిట్ కిక్కుతో నాగ్ అశ్విన్ ..తన తరువాతి సినిమా ఏ హీరోతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు అనే విషయం అందరిలో ఆసక్తిగా మారింది. కల్కి 2 సినిమా కూడా త్వరలోనే రాబోతుందని టాక్. అలానే ఈ కల్కి-2 సినిమా పూర్తి కాకముందే ఓ టాలీవుడ్ స్టార్ హీరోతో జాక్ పాట్ ఛాన్స్ అందుకున్నాడని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.గ్లోబల్ స్టార్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో నాగ్ అశ్వీన్ సినిమా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. రాంచరణ్ కల్కి2898 ఏడీ సినిమా చూసి..రామ్ చరణ్ ఇంప్రెస్ అయ్యారంట. అంతేకాక స్వయంగా నాగ్ అశ్వీన్ ఫోన్ చేసి.. విష్ చెప్పారంట. అంతేకాదు వీళ్ళ మాటల సందర్భంలో ఒక ప్రాజెక్టు కూడా కన్ఫర్మ్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నెటింట్లో ఇప్పుడు ఇదే వార్త హాట్ హాట్ గా ట్రెండ్ అవుతుంది. మరి.. ఈ న్యూస్ కి సంబంధించి పూర్తి వివరాలు తెలియాలంటే.. మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ప్రైవేట్ పార్ట్‌ను చేత్తో దాచుకున్న అనసూయ



యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనసూయ ఏం చేసిన కూడా సంచలనమే అన్నట్టుగా ఉంటుంది. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ తరువాత యాంకర్‌గా , హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇలా పలు విభిన్న పాత్రల్లో కనిపిస్తూ మెప్పిస్తోంది.ఆమె కోసమే కొందరు దర్శకులు కథలు రాస్తున్నారంటే..అనసూయ ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందం , అభినయం రెండు ఉన్న అనసూయకు వివాదాలు కూడా కొత్తేం కాదు.బహిరంగంగానే ముద్దులు, హగ్గులు, బికినీలతో రచ్చ చేస్తూ..ట్రోలింగ్ బారిన పడుతున్నారామె. ఇక హీరో విజయ్ దేవరకొండతో వివాదం గురించి అందరికి తెలిసిందే. తనని విమర్శించిన వారికి అదే రీతిలో ధీటుగా సమాధానం కౌంటరిస్తుంటుంది ఈ హ్యాట్ బ్యూటీ. 38 ఏళ్ల వయస్సులో కూడా సూపర్ హాట్‌గా కనిపిస్తూ అభిమానులను అలరిస్తుంది. గ్లామర్‌గా కనిపించడానికి అనసూయ తెగ కష్టపడుతుంటుంది.ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టినా, మోడ్రన్ డ్రెస్ వేసినా తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతిపోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. బ్లూ కలర్ స్కార్క్ వేసిన ఫొటోలను అభిమానుల ముందుంచింది. ఈ ఫొటోల్లో అనసూయ అభిమానుల మనసులు దోచేసింది.వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కనువిందు చేసింది. స్కార్క్‌లో పరువాలను ప్రదర్శిస్తూ మైమరిపించింది.మోడ్రన్ లుక్‌లో ఈ హాట్ బ్యూటీ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. రోజు రోజుకు అందాల డోస్ రెట్టింపు చేస్తూ హీరోయిన్స్‌కే అసూయ పుట్టేలా అందాలన్నీ ప్రదర్శిస్తోంది. నవ్వులు చిందిస్తూ అభిమానులకు వినోదం పంచింది. నిండైన చీరలో చీరకట్టులో వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కనువిందు చేసింది. పట్టుచీరలో పరువాలను ప్రదర్శిస్తూ మైమరిపించింది.ట్రెడిషనల్ లుక్‌లో ఈ హాట్ బ్యూటీ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు.రోజు రోజుకు అందాల డోస్ రెట్టింపు చేస్తూ హీరోయిన్స్‌కే అసూయ పుట్టేలా అందాలన్నీ ప్రదర్శిస్తోంది. తన థైస్‌కు చేతులు అడ్డం పెట్టుకని మరీ ఫొటోలకు ఫోజులిచ్చింది. ముద్దుగుమ్మ అందాలకు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అన్నం తింటున్నావా.. అందం తింటున్నావా అనసూయ అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ బిజీగా ఉన్న నేపథ్యంలో జబర్దస్త్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. ప్రస్తుతం అనసూయ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# లవ్లీ హీరోయిన్ లేటెస్ట్ ఫోటోలు చూస్తే ఫిదా అవ్వాల్సిందే.. ఈ రేంజ్‌లో ఉందేంటీ.!

కన్నడ ఇండస్ట్రీ నుంచి చాలా మంది హీరోయిన్ టాలీవుడ్‌లో తమ సత్తా చాటుకుంటూ దూసుకు పోతున్నారు. కానీ ఓ అమ్మడు మాత్రం తెలుగులో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది ఆ బ్యూటీ ,మరెవరో కాదు శాన్వి.కన్నడ ఇండస్ట్రీ నుంచి చాలా మంది హీరోయిన్ టాలీవుడ్ లో తమ సత్తా చాటుకుంటూ దూసుకుపోతున్నారు. కానీ ఓ అమ్మడు మాత్రం తెలుగులో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది ఆ బ్యూటీ ,మరెవరో కాదు శాన్వి.ఆది సాయి కుమార్ హీరోగా నటించిన లవ్లీ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. తొలి తోనే మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. ఈ లో తన నటనతో అందంతో ఆకట్టుకుంది.ఆతర్వాత తెలుగులో ఒకటి రెండు ల్లో నటించింది. కానీ ఇక్కడ అంతగా సక్సెస్ కాలేకపోయింది శాన్వి. దాంతో కన్నడ ఇండస్ట్రీని నమ్ముకుంది. అక్కడ చాలా ల్లో కనిపించి మెప్పించింది. కన్నడలో మంచి క్రేజ్ తెచ్చుకుంది.



# మిల్క్ బ్యూటీ బయోగ్రఫీ వద్దంటూ షాక్ ఇచ్చిన పేరెంట్స్..!

హ్యాపీడేస్ సినిమాతో తెలుగు యువతలో చిరస్థాయిగా క్రష్ ముద్ర వేసుకుంది బ్యూటిఫుల్తమన్నా . మంచు మనోజ్ శ్రీ సినిమాతో తెలుగులోకి పరిచయమైనప్పటికీ హ్యాపీ డేస్ తీసుకొచ్చిన క్రేజ్ అంతా ఇంతా కాదు.అందులో మధుగా యూత్ గుండెల్లో గూడు కట్టుకుంది. అనంతరం తెలుగు, తమిళం వంటి సౌత్ సినిమాలతోనే కాకుండా హిందీలోను తన సత్తా చాటుతూ హీరోయిన్‌గా దూసుకుపోయింది తమన్నా. తెలుగులో దాదాపు అగ్ర హీరోలందరి కలిసి నటించి స్టార్ హీరోయిన్ రేంజ్ సంపాదించుకుంది.అయితే తాజాగా తమన్నా పై వచ్చిన ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది.అదేంటంటే బెంగళూరులోని హెబ్బళ సింధీ పాఠశాలలో ఏడో తరగతి బుక్స్‌లో హీరోయిన్ తమన్నా జీవిత చరిత్రను ఓ పాఠ్యాంశంగా చేర్చడంపై విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. తమన్నా జీవిత చరిత్రను స్కూల్ బుక్స్ నుంచి తొలగించాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తోన్నారు.ఏడో తరగతి బుక్స్‌లో తమన్నాతో పాటు బాలీవుడ్ హీరో రణ్‌వీర్‌సింగ్ జీవిత చరిత్రను ఓ పాఠ్యాంశంగా చేర్చారు. సింధీ వర్గం నుంచి సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి పాన్ ఇండియన్ లెవెల్‌లో పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న రణ్‌వీర్‌సింగ్, తమన్నా జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్కూల్ మేనేజ్‌మెంట్ భావించింది. ఈ ఏడాది కొత్త పాఠ్యపుస్తకాల్లో తమన్నాతో పాటు రణ్‌వీర్‌సింగ్ సినీ ప్రయాణాన్ని, సాధించిన విజయాలు, అవార్డులను ఆవిష్కరిస్తూ పాఠ్యాంశాలను చేర్చారు.తమన్నా జీవితాన్ని పాఠ్యాంశంగా స్కూల్ బుక్స్‌లో పెట్టడంపై పేరెంట్స్‌తో పాటు విద్యా సంఘాలు వ్యతిరేకెత్తిస్తోన్నాయి. తమన్నా జీవితం చరిత్రను స్కూల్ బుక్స్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తోన్నారు. ఈ వివాదంపై చిల్డ్రన్ రైట్స్ కమీషన్‌తో పాటు కర్ణాటక ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్స్ బోర్డ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.సింధీ వర్గం నుంచి ఫేమస్ అయిన కళాకారుల జీవితాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని , తమన్నా గురించి కాకుండా ఎవరైనా వెటరన్ యాక్టర్స్ లైఫ్‌ను సిలబస్‌లో చేర్చితే బాగుండేదని అంటున్నారు. తమన్నా గురించి పుస్తకాల్లో ఒకటి ఉంటే ఇంటర్‌నెట్‌లో మాత్రం ఫొటోలు, కంటెంట్ మరోలా ఉండటంతో విద్యార్థులు కన్ఫ్యూజ్ అయ్యే అవకాశం ఉందని ఓ విద్యార్థి తండ్రి ఈ కంప్లైంట్‌లో పేర్కొన్నాడు.తమన్నా జీవితం నుంచి ఏడో తరగతి విద్యార్థులు ఏ విధంగానూ స్ఫూర్తి పొందలేరని, వారికి ఆమె పాఠం సూటబుల్ కాదంటూ మరో పేరెంట్ తన కంప్లైంట్‌లో తెలిపాడు. బోల్డ్, సెమీ న్యూడ్ రోల్స్ చేసే వారి జీవితాలను పాఠాలుగా స్కూల్ బుక్స్‌లో సమంజసం కాదని స్కూల్ యాజమాన్యంపై విమర్శలు గుప్పిస్తున్నారు.తమన్నాజీవితాన్ని పాఠంగా పెట్టడంపై కర్ణాటక ప్రైమరీ సెకండరీ స్కూల్ బోర్డ్ సీరియస్ అయినట్లు తెలిసింది. బోర్డ్ అనుమతి లేకుండా స్కూల్ సిలబస్‌లో జోడించిన తమన్నా జీవిత చరిత్రను సిలబస్ నుంచి తొలగించాలని స్కూల్ వర్గాలకు సూచించినట్లు సమాచారం. రణ్‌వీర్‌సింగ్ జీవిత చరిత్రపై పేరెంట్స్ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని సమాచారం. కేవలం తమన్నా పాఠాన్ని మాత్రమే తొలగించాలని డిమాండ్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం తమన్నా తెలుగులో ఓదెల 2 మూవీ చేస్తోంది. డైరెక్టర్ సంపత్ నంది క్రియేటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తోన్నారు. ఇందులో శివశక్తి అనేపాత్రలోతమన్నా కనిపించబోతున్నది. హెబ్బా పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నది.

